క్లుప్తంగా

ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో శనివారం ఆరోగ్యశ్రీ విభాగం ప్రతినిధి లిల్లీ పుష్ప, స్టాఫ్ నర్సు కవిత ఆయుష్మాన్‌భారత్, ఆరోగ్యశ్రీ పథకాలపై అవగాహన కల్పించారు. తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి ఆయుష్మాన్‌భారత్ పథకం కింద 1,657రకాల జబ్బులకు రూ.5లక్షల వరకు ఉచితంగా వైద్యం పొందవచ్చన్నారు. విద్యార్థినులు తమ కుటుంబ సభ్యులకు ఈ వివరాలు తెలియజేయాలని సూచించారు. మరింత సమాచారం కోసం 9652865641, 8333817062, 8333817038ను సంప్రదించాలని వారు సూచించారు. ప్రిన్సిపాల్ సంగీత, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం



డిచ్‌పల్లి: మండలంలోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో శనివారం మండల ఆయుర్వేద వైద్యురాలు మాధవి ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఆయుర్వేద వైద్యం ప్రాధాన్యత, ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయుర్వేద కరదీపక ను ఆవిష్కరించారు. వైద్య సిబ్బంది ధనలక్ష్మి, మురళి, ప్రిన్సిపాల్ సవిత, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ ఉన్న పంటలు సాగుచేయాలి



ధర్పల్లి: రైతులు ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సూచించారు. మండలంలోని మైలారం గ్రామంలో శనివారం పసుపుపంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై వారు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి నర్సింగ్ దాస్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కొఆర్డినేటర్ డా. నవీన్ కుమార్, ఉద్యాన శాస్త్రవేత్త బీ.వి రాజ్‌కుమార్,స్పైస్ బోర్డు డిప్యుటీ డైరెక్టర్ ఎస్ సుందరేషన్, రైతు సంఘాల నాయకుడు తిరుపతి రెడ్డి, ఏవో ప్రవీణ్ కుమార్, సంధ్యారాణి, రాజేందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల తనిఖీ



ధర్పల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్, సీతాయిపేట్‌లోని ప్రభుత్వ పాఠశాలలను శనివారం తహసీల్దార్ మాలతి తనిఖీ చేశారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని, పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని తహసీల్దార్ మధ్యాహ్న భోజన కార్మికులను సూచించారు.

పోలీసుస్టేషన్‌లో ఓపెన్ హౌస్



జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విద్యార్థులకు పోలీసుల విధులపై అవగాహన కల్పించారు. పోలీస్‌స్టేషన్‌లో జరిగే విషయాలను విద్యార్థులకు వివరించారు. ఏఎస్సై సుశీల్, వెంకట్‌కుమార్, రైటర్ భూపతి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

సుభాష్‌నగర్: నగరంలోని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో శనివారం వసుధ ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభించారు. ఈసందర్భంగా వీహెచ్‌పీ తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి యాదిరెడ్డి మాట్లాడుతూ.. కుట్టు శిక్షణా కేంద్రం ప్రతిరోజు కొనసాగుతోందని, ఆసక్తి ఉన్న వారు వీహెచ్‌పీ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఫౌండేషన్ ప్రతినిధులు, వీహెచ్‌పీ సభ్యులు ఉన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

తెయూ(డిచ్‌పల్లి)/డిచ్‌పల్లి/ధర్పల్లి/జక్రాన్‌పల్లి/నిజామాబాద్‌రూరల్/ఇందల్వాయి/మోపాల్: మొక్కలను ప్రతిఒక్కరూ నాటి, సంరక్షించాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ పిలుపు మేరకు నిర్వహిస్తున్న కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. తెయూ క్యాంపస్‌లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి మొక్కలు నాటారు. క్యాంపస్‌లో సిబ్బంది సుమారు వేయి మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ నాటిన మొక్కను సంరక్షించాలన్నారు. అలాగే ప్రతి గ్రామంలో వెయ్యి మొక్కలు నాటేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.



తెయూ క్యాంపస్‌లో మొక్కలు నాటుతున్న రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి, తదితరులు



తెయూలో..



కలిగోట్ గ్రామంలో..



నిజామాబాద్ రూరల్ మండలంలో..

రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ

సిరికొండ: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు ఒకే విడతలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర నాయకుడు ఆరికెల నర్సారెడ్డి తెలిపారు. మండల కేంద్రంతో పాటు కొండూర్ గ్రామంలో శనివారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో పలువురు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. రవి, నరేష్, నర్సయ్య, రాజేందర్, భూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పథకాలను వివరిస్తున్న నర్సారెడ్డి

రూరల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): బీఆర్‌ఎస్ నాయకులు మరోసారి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకునేందుకు సిద్ధమయ్యారని, ఈసారి రూరల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని పీసీసీ ప్రధానకార్యదర్శి నగేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఒడ్డెర కాలనీ గ్రామపంచాయతీలో శనివారం పలువురు నగేష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే సిలిండర్, ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, పింఛన్ రూ.4016, ఇతర అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. నాయకులు కెతావత్ యాదగిరి, మాజీ ఎంపీటీసీలు రవి, సుభాష్, నరహరి, గురువయ్య, దుర్గయ్య, సాయికుమార్, రమేష్ పాల్గొన్నారు.



మహిళలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న నగేష్‌రెడ్డి

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నిజామాబాద్‌నాగారం: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పీఆర్‌సీ కమిటీ నియమించి ఐఆర్ ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) రాష్ట్ర నాయకులు చావ రవి, శాంతన్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మూడు దశల పోరాట కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈమేరకు 12న జిల్లా స్థాయి నిరసన చేపట్టాగా, సెప్టెంబర్ 1న రాష్ట్రస్థాయి మహాధర్నాను విజయవంతం చేయాలన్నారు. అంతకుముందు కార్యక్రమ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు యానం విజయ కుమార్, రమేష్, జాధవ్ వెంకట్ రావు, సత్యానంద్, రమేష్ పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

సంక్షిప్తం

పశువులకు టీకాలు



సిరికొండ: మండలంలోని మెట్టుమర్రి తండాలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మండల పశు వైద్యాధికారి బాబురావు వేశారు. సర్పంచ్ మంజుల బాల్‌సింగ్, ఉపసర్పంచ్ జగన్, సిబ్బంది శ్రీనివాస్, చంద్రశేఖర్, సతీష్, రైతులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌లో శనివారం పలువురు లబ్ధిదారులు రెండో విడత కింద గొర్రెల పంపిణీ చేపట్టారు. మండల పశువైద్యాధికారిణి శిరీషా, సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఎంపీటీసీ గంగారెడ్డి, వార్డు సభ్యుడు సత్యం, గోపాల మిత్ర పోశెట్టి పాల్గొన్నారు.

మదర్ థెరిస్సాకు ఘన నివాళి

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్, కిడ్స్ పార్క్ పాఠశాలల్లో శనివారం భారతరత్న మదర్‌థెరిస్సా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో థెరిస్సా చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ నర్సయ్య, కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పింఛన్‌దారులకు తప్పిన తిప్పలు

జక్రాన్‌పల్లి: మండలంలోని కేశ్‌పల్లి గ్రామంలో సర్పంచ్ మైదం మహేశ్వర్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంతో పింఛన్‌దారులకు తిప్పలు తప్పాయి. గతంలో జీపీలో ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో కేశవనాథ ఆలయం వద్ద పింఛన్ పంపిణీ చేసేవారు. దీంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం జీపీలోనే ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంతో వారు జీపీ కార్యాలయంలోనే పింఛన్లు తీసుకుంటున్నారు.

మధుశేఖర్‌కు సన్మానం

నిజామాబాద్‌నాగారం: ఇండియన్ ఇన్‌స్టూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్ మధుశేఖర్‌ను శనవారం ఆర్మూర్‌లో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ సత్కరించారు. ఎన్‌డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గోరికంటి లింగన్న, సాయన్న, గంగాధర్, కిరణ్ అనుపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాష్ అంబేడ్కర్‌ను కలిసిన నేతలు

నిజామాబాద్‌నాగారం: ముంబైలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మునిమనవడు ప్రకాష్ అంబేడ్కర్‌ను శనివారం జిల్లా మాల మహానాడు నాయకులు కలిశారు. అక్టోబర్‌లో జిల్లాలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సభకు హాజరు కావాలని కోరారు. నాయకులు నాగరాజ్, ఎల్లయ్య, కిష్టయ్య, ప్రభాకర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు

పటాన్ చెరువు నుంచి చేవెళ్ల సభకు ర్యాలీ

ఖలీల్‌వాడి: చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ ప్రజా గర్జన సభకు పటాన్ చెరువు నుంచి వెళుతున్న వాహనాలను డీసీసీ అధ్యక్షుడు, పటాన్ చెరువు జన సమీకరణ ఇన్‌చార్జి మానాల మోహన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నాయకులు శ్రీనివాస్ గౌడ్, కేశ వేణు, వేణు రాజ్, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



సుభాష్‌నగర్: నగరంలోని 50వ డివిజన్‌లో ఎస్సీ మోర్చా సీనియర్ కార్యకర్త విజయ్ తండ్రి భూమయ్య, 9వ డివిజన్‌లో వడ్డెర నవీన్, వ్యాపారవేత్త గాలి నాగరాజు తండ్రి శంకరయ్య ఇటీవల మృతిచెందారు. శనివారం బాధిత కుటుంబసభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పరామర్శించారు. నాయకులు మాస్టర్ శంకర్, లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

గోల్‌హనుమాన్ ఆలయంలో హనుమాన్ చాలీసా



నిజామాబాద్ సిటీ: నగరంలోని గోల్ హనుమాన్ ఆలయంలో శనివారం రాత్రి భక్తులు హనుమాన్ చాలీసా పఠనం చేశారు. అనంతరం అర్చకులు ఆంజనేయ స్వామికి హారతి ఇచ్చి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ నీలగిరి రాజు, ఆలయ అర్చకులు జయరాజ్ జోషి, లక్ష్మీ నారాయణ తివారి, దయాకర్ త్రిపాఠి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారికి పల్లకీసేవ



నిజామాబాద్ సిటీ: నగరంలోని జెండా బాలాజీ మందిరంలో శనివారం రాత్రి వేంకటేశ్వర స్వామికి పల్లకీసేవ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

సమస్యను పరిష్కరించండి



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని లలితామహాల్ టాకీస్ వద్దగల రైల్వే గేట్ అధిక సమయం మూసి ఉంచడంతో ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని రైల్వే పరిరక్షణ సమితి సభ్యులు, స్థానికులు, వ్యాపారులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం సాయంత్రం రైల్వే గేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. రైల్వే పరిరక్షణ సమితి అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ.. తరచూ రైల్వే గేట్ అధిక సమయంలో మూసి ఉంచడంతో ఇక్కడి వ్యాపారులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇటీవల సమస్యను రైల్వే అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, రైల్వే అధికారులు వెంటనే స్పందించి మా సమస్యను పరిష్కరించాలని కోరారు. ఉదయం 2గంటలు, సాయంత్రం 2గంటలు రైల్వే గేట్‌ను తెరిచి ఉంచామని, గూడ్స్, ప్యాసింజర్ రైళ్లు పెరగడంతో గేట్లును మూసివేస్తున్నట్లు రైల్వే వర్గాల ద్వారా తెలిసింది.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఖలీల్‌వాడి: మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతన చట్టం ప్రకారం రూ.26వేలు ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పుట్ట వరదయ్య మున్సిపల్ కమిషనర్ మకరందుకు వినతిపత్రం అందజేశారు. వరదయ్య మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్‌లో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నాయకులు శివరాజు, గుండు గంగాధర్, సురేష్, రామ్మోహన్, నవీన్ కుమార్ , దుర్గాప్రసాద్, శివకుమార్ పాల్గొన్నారు

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి





నడిపల్లిలో బీఎల్‌వోలకు అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో రాజేంద్రకుమార్.. పాంగ్రా గ్రామంలో..

డిచ్‌పల్లి/ధర్పల్లి: 18ఏళ్ల నిండిన పౌరులు ఓటరుగా నమోదు చేసుకోవాలని నిజామాబాద్ రూరల్ ఎన్నికల అధికారి, ఆర్డీవో రాజేంద్రకుమార్ తెలిపారు. ఈనెల 26, 27, సెప్టెంబర్ 2, 3వ తేదీల్లో బూత్‌స్థాయిలో ఓటర్ స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని నడిపల్లి ఉర్దూ మీడియం పాఠశాలలోని పోలింగ్‌బూత్‌లను సందర్శించారు. అలాగే ధర్పల్లిలో మండల స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితా తయారు చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. ఏఈఆర్‌వో రాజేందర్, ఆర్‌ఐ సంతోష్, బీఎల్‌వో లు అమీనా, నుస్రత్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన..

నిజామాబాద్‌రూరల్/మోపాల్: మండలంలోని పాంగ్రా, ముబారక్‌నగర్ గ్రా మాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ అనురుద్ పరిశీలించారు. మోపాల్ మండలంలోని బోర్గాం(పి), కంజర్, కులాస్‌పూర్, చిన్నాపూర్, తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ ఖాజా ఖుద్బుద్దీన్ పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తదితర సవరణల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ధరల పెరుగుదలను నియంత్రించాలి

ఖలీల్‌వాడి: కేంద్ర ప్రభుత్వం వెంటనే నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను నియంత్రించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1నుంచి 7వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు కూరగాయల ధరలు పెరుగుదలతో కొనలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. పేదలు ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేక అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి, సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు పెద్ది వెంకట్రాములు, మల్యాల గోవర్ధన్, రాములు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

బీజేపీ విజయమే లక్ష్యంగా పని చేయాలి

జక్రాన్‌పల్లి: రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలని ఒరిస్సా ఎమ్మెల్యే తరంగ గొగొయ్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని యాదవ సంఘ భవనంలో శనివారం పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణలో సైతం బీజేపీ అధికారంలోకి వస్తామన్నారు. రూరల్ ఇన్‌చార్జి దినేష్ కులాచారి, ఎంపీపీ గద్దె భూమన్న, గంగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శివకుమార్, కిషన్‌నాయక్, పోశన్న, రాజేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఒరిస్సా ఎమ్మెల్యే తరంగ గొగోయ్

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం పట్టణ మన రజక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. టౌన్ అధ్యక్షుడిగా కనకరాజు, కార్యదర్శిగా శ్యామ్ సింగ్, కోశాధికారి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ, చిన్న సాయిలు, శివ కుమార్, రూపేష్, అశోక్, సహాయ కార్యదర్శులుగా విజయ్, శంకర్, గంగరాజు, శంకర్ సింగ్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నేషనల్ కోఆర్డినేటర్ మల్లేష్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్‌కు మద్దతు ఇచ్చిన పార్టీకే తమ మద్దతు ఉంటుందని తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,850	వెండి (కిలో)	77,500
22 క్యారెట్స్	56,101	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	60	దోసకాయ	15	30
దొండకాయ	25	40	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	18	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	40	60	బీట్‌రూట్	35	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	30	50
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 గాండివధారి అర్జున(తెలుగు)-10.40 1.30,4.30,7.30,10.30

స్క్రీన్-2 కింగ్ ఆఫ్ కొత్త (తెలుగు)-9.50,4.15
జైలర్(తెలుగు)-1.05 7.35
గదర్-2(హిందీ)- 10.45

స్క్రీన్-3 బెదురులంక(తెలుగు)-10.40
డ్రీమ్ గర్ల్-2(హిందీ)-1.40, 4.25, 10.25
కింగ్ ఆఫ్ కొత్త(తెలుగు)-7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 కోక్(తెలుగు)- 10.05
గాండివధారి అర్జున(తెలుగు)-1.40 4.40,7.40,10.40

స్క్రీన్-2 జైలర్(తెలుగు)- 12.00 10.00
గదర్-2(హిందీ)-3.25
డ్రీమ్‌గర్ల్(హిందీ)-7.00

స్క్రీన్-3 గాండీవధారి అర్జున(తెలుగు)-9.50
డ్రీమ్ గర్ల్-2(హిందీ)-12.50
కోక్(తెలుగు)-3.50 10.20

స్క్రీన్-4 డ్రీమ్ గర్ల్-2(హిందీ)-10.20 10.30
అఖిలా(హిందీ)-4.30
బెదురులంక-2012(తెలుగు)-1.20 7.20

దేవి గాండివధారి అర్జున(తెలుగు)

నటరాజ్ బెదురులంక(తెలుగు)

లలితామహల్ కింగ్ ఆఫ్ కొత్త(తెలుగు)

విజయ్ జైలర్(తెలుగు)